W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-8-2025




## యువతకు ఉపాధి భరోసా



యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లబిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం టేకులపల్లి లోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

07




కూసుమంచి, మహా

08

# రెవెన్యూ లీలలు

## బ్రతికుండగానే.. చంపేశారు..

- దరఖాస్తు చేసుకున్నది బర్త్ సర్టిఫికెట్ కోసం.. ఇచ్చింది డెత్ సర్టిఫికెట్
- ఇదేంటని అడిగితే .. అసభ్యంగా ప్రవర్తించిన ఉద్యోగి
- క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలంటున్న బాధిత మహిళా

బ్రతికి ఉన్న ఓ చిన్నారిని చంపేశారు.. బయటకాదండీ బాబు.. ఆన్ లైన్ లో.. రెవెన్యూ లీలలు ఆ విధంగా ఉన్నాయి..తన కుమార్తేకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని సదరు మహిళా దరఖాస్తు చేసుకుంటే.. డెత్ సర్టిఫికెట్ ను ఇచ్చి చేతులు దులుపుకున్నారు రెవెన్యూ ఉద్యోగులు.. ఇదేంటని ఆ ఉద్యోగిని అడిగితే ఇది ఇచ్చేదు ఎక్కువ అంటూ అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధిత మహిళా మీడియా ముందు వాపోయింది. ఈ సంఘటన కూసుమంచి మండలంలో బుధవారం చోటు చేసుకుంది.

### బర్త్ సర్టిఫికేట్ బదులు..

డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన రెవెన్యూ శాఖ తన బిడ్డకు బర్త్ సర్టిఫికెట్ బదులు డెత్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు చిన్నారి తల్లి గమనించింది. షాక్ గురైనా తల్లి మమతా చాలా సేపు బాధ పడింది. తక్షణమే రెవెన్యూ ఆఫీస్ కు వెళ్ళి డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన ఉద్యోగిపై మండ పడింది. అధికారిని ఇది ఏమిటని అడుగగా వెంటనే ఆమే దగ్గర నుండి లాక్కొని చింపివేసి నట్లు బాధిత మహిళా తెలిపింది.

### బర్త్ సర్టిఫికేట్ ఇచ్చిన.. అందులో తప్పులు

డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన రెవెన్యూ అధికారులు, దానిని తీసుకుని బర్త్ సర్టిఫికెట్ అందించారు. కానీ అందులో ఎక్కడ డెలివరీ అయినా వివరాలు నమోదు చేయలేదు. అది పంచాయతీ సెక్రటరికి చూపించగా ఆయన వెనక్కి పంపించాడు. దీంతో ఆగ్రహంతో ఉన్న మమత తిరిగి రెవెన్యూ ఆఫీస్ కు వచ్చి హాస్పిటల్ వివరాలను నమోదు చేయాలని అడిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఆ ఉద్యోగి మమత పై దురుసుగా ప్రవర్తించాడని మమతా వాపోయింది. నేను నీకు ఇది ఇవ్వడమే ఎక్కువ, అసలు నేను నీకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వను. తహసీల్దార్ ను వెళ్లి అడుక్కో పా అంటూ ఆమెను తీవ్రంగా మందలించాడు.

## ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్

### కేంద్రానికి ప్రణాళిక సమర్పించిన భట్టి



03

తెలంగాణ రాష్ట్రం మైక్రో, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిలో ప్రతిష్టాత్మక అడుగులు వేస్తోంది. రాష్ట్రం లోని యువతకు ఉపాధి అవకా శాలు కల్పించే దిశగా పారిశ్రామిక వృద్ధికి అనుకూల వాతావరణం అందించేందుకు ముఖ్య ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలోని మధిర నియోజకవర్గంలో రెండు కొత్త ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తెలంగాణ కోరింది.

## మూడేళ్ల అక్రమం.. చివరికి సీజ్

### అనుమతిలేని పాఠశాలపై కొరడా



04

తెలంగాణలో విద్యా రంగం కార్పొరేట్ దోపిడీకి నిలయంగా మారినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యం, ప్రైవేట్ యాజమాన్యాల భగభరణం కారణంగా నిర్భందంగా నడుస్తున్న పాఠశాలలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని నందా తండాలో అనుమతులు లేకుండా మూడేళ్లుగా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను ఎట్టకేలకు బుధవారం విద్యాశాఖ సీజ్ చేయడం పెద్ద చర్చకు దారి తీసింది.

W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-8-2025





## పినపాక, మణుగూరు అభివృద్ధి ప్రధాత



బొల్లోజు అయోధ్య సిపిఐ జిల్లా నేతల్లో కీలక నేతగా ఉన్నాం. మణుగూరు జడ్పీటీసీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్‌కు వైస్ చైర్మన్‌గా పని చేశారు. మణుగూరు, పినపాక ప్రాంతాల్లో పార్టీని అభివృద్ధి చేయడంలో ఆయన పాత్ర అమోఘం.

## సిపిఐ నేత బొల్లోజు అయోధ్య

# రోడ్ ప్రమాదంలో దుర్మరణం

## సూర్యాపేట వద్ద జరిగిన రోడ్ ప్రమాదం

### ముందుగా వెలుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం



సిపిఐ నేత ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ ,సిపిఐ రాష్ట్ర నాయకులూ బొల్లోజు అయోధ్య రోడ్ ప్రమాదంలో దుర్మరణం. బుధవారం ఉదయం సూర్యాపేట లోని తన కూతురు ఇంటివద్ద నుంచి హైద్రాబాద్ బయలుదేరారు. అంతకు ముందు రోజు రాత్రి ఆయన మణుగూరు నుంచి సూర్యాపేటలోని తన కూతురు వద్ద రాష్ట్ర బస చేసి ఉదయం 5 గంటల ప్రాంతంలో హైద్రాబాద్ బయలుదేరారు. కొద్దీ సేపటికే సూర్యాపేట వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో ఆయన మృతి చెందారు. ఆసమయంలో తన కారులో డ్రైవర్ తో మాత్రమే ఉన్నారు. ముందుగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో కారు లారీని బలంగా ఢీకొట్టింది .. ఈ ప్రమాదంలో అయోధ్య అక్కడికక్కడే మరణించగా , డ్రైవర్ కు గాయాలైయ్యాయి. ఆయన భౌతిక ఖాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ..అనంతరం అక్కడ నుంచి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్ ప్రజల దర్శనార్థం కొద్దిసేపు ఉంచి ,అక్కడ నుంచి కొత్తగూడెంలో సిపిఐ కార్యాలయంలో కొద్దీ సేపు ఉంచిన అనంతరం తన సొంత ఊరు మణుగూరు తరలిస్తారు. మణుగూరులో అంత్యక్రియలు జరుగుతాయని సిపిఐ నేతలు తెలిపారు .

### దిగ్భ్రాంతిలో సిపిఐ శ్రేణులు

అయోధ్య రోడ్ ప్రమాదంలో మరణించారన్న వార్త సిపిఐ శ్రేణులను దిగ్భ్రాంతికి గురిచేసింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తన కార్యక్రమాలను రద్దు చేసుకొని అయోధ్య అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బయలుదేరారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు , సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు భాగం హేమంతరావు , సిపిఐ ఖమ్మం ,కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు , దండి సురేష్ , సాబీర్ పాషాలు అయోధ్య మరణంపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్

## కేంద్రానికి ప్రణాళిక సమర్పించిన డిప్యూటీ సీఎం

■ ఎస్సీ యువతకు పారిశ్రామిక అవకాశాలు: భట్టి ,శ్రీధర్ బాబు కేంద్ర మంత్రి వద్ద విజ్ఞప్తి

■ ఎంఎస్ ఎంఈ రంగం బలోపేతానికి తెలంగాణ కృషి



ఖమ్మం, మహా: తెలంగాణ రాష్ట్రం మైక్రో, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిలో ప్రతిష్టాత్మక అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పారిశ్రామిక వృద్ధికి అనుకూల వాతావరణం అందించేందుకు ముఖ్య ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలోని మధిర నియోజకవర్గంలో రెండు కొత్త ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తెలంగాణ కోరింది. ఇందుకోసం ఢిల్లీకి వెళ్లిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని బృందం బుధవారం కేంద్ర మంత్రి జితేంద్ర మాంజీని కలిశారు. రాష్ట్ర స్థాయి ప్రణాళికలను వివరించి, మద్దతు కోరుతూ లేఖను సమర్పించారు. రాష్ట్రం మొత్తం 119 నియోజకవర్గాల్లోనూ ఇటువంటి పార్కుల ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందిలి

### కేంద్ర మంత్రికి వివరించిన ప్రణాళికలు

మధిర మండలంలోని యెండపల్లి గ్రామంలో 85 ఎకరాల్లో, ఎర్రుపాలెం మండలంలోని రెమిడిచర్ల గ్రామంలో 60 ఎకరాల్లో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. హైదరాబాద్%–%విజయవాడ జాతీయ రహదారి 65కు సమీపంలో ఉండటం వల్ల ఈ పార్కులకు వ్యూహాత్మక స్థానం లభిస్తుందని, రైలు, రహదారి, పోర్టు వంటి మౌలిక అనుసంధానాలు సులభంగా ఉండటంతో పారిశ్రామిక అభివృద్ధికి ఇది అనుకూలంగా మారుతుందని భట్టి విక్రమార్క వివరించారు.

### ఉపాధి అవకాశాల కలయిక

ఈ రెండు పార్కుల ద్వారా కనీసం 5,000 ప్రత్యక్ష, 15,000 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించగలమని అధికారులు అంచనా వేశారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాల యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ పారిశ్రామిక అభివృద్ధిలో వారిని భాగస్వాములుగా మారుస్తామని తెలిపారు. తయారీ రంగాన్ని దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాలతో కూడిన పార్కులుగా వీటిని అభివృద్ధి చేయనున్నారు.

### ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ యం ఈ పార్క్ లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం, రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పార్క్‌ను స్థాపించేందుకు సంకల్పించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలతో కూడిన ఈ పార్కులు చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా ఉంటాయి. వీటిలో హాస్టళ్లు, కమన్ కిచెన్లు, టాయిలెట్లు, టెస్టింగ్ సెంటర్లు, మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధి సేవలు, మార్కెట్ వ్యూహాలపై మార్గదర్శకత వంటి అనేక వసతులు ఉండనున్నాయి.

### ఇప్పటికే 25 ప్రాజెక్టుల అమలు

ప్రస్తుతం ఎం ఎస్ ఎం ఈ సిడిపి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం కేంద్ర సహకారంతో 25 ప్రాజెక్టులను అమలు చేస్తోంది. వీటిలో పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల కాంప్లెక్సులు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఉన్నాయి. ఇవి రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ రంగానికి బలమైన మద్దతుగా నిలుస్తున్నాయి.

## మధిరకు ఈ నెల 10న డిప్యూటీ సీఎం రాక

మధిర మహా: మధిర మండలంలో ఈనెల 10న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం వంగవీడులో రూ.600 కోట్లతో నిర్మించే జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు గమనించి విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



ఖమ్మం సిటీ, మహా: ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళ్లు అర్పించారు ఆ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ గారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమైనవిగా ఎప్పటికీ నిలుస్తాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన సేవలకు గౌరవంగా ఒక విశ్వవిద్యాలయానికి, ఒక జిల్లాకు ఆచార్య జయశంకర్ పేరు పెట్టిన సందర్భాన్ని గుర్తు చేశారు. నేటి తరం యువత ఆయన ఆశయాలను తెలుసుకొని ఆ దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. ఆచార్య జయశంకర్ తన విద్యా జీవితం మొత్తాన్ని తెలంగాణ హక్కుల కోసం అంకితం చేసారని విద్యావేత్తగా, పరిశోధకుడిగా, ఉద్యమ నాయకుడిగా ఆయన చేసిన సేవలు ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా కలిసి నడవాలని అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని నామ తన సందేశంలో తెలిపారు.

## అయోధ్య మృతి పట్ల నామ సంతాపం

ఖమ్మం సిటీ, మహా: సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.

## ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జయశంకర్



ఖమ్మం,మహా: తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా అధికారులు స్మరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు.

## ఏడాది క్రితం జరిగిన చోరీ వెలుగులోకి

వైరా, మహా: వైరా మండలం పూసలపాడు గ్రామంలో ఏడాది క్రితం జరిగిన చోరీ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి చెరుకుపల్లి ప్రసాద్ ఇంట్లో 2024 ఆగస్టులో ఎల్ఈడి టీవీ (80 వేల రూపాయల విలువ)తో పాటు నగదు, ఇతర వస్తువులు చోరీకి గురయ్యాయి. అప్పుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో సిరిపురం గ్రామానికి చెందిన యువకులు ఇసాకు, సాయి ఈ దొంగతనానికి పాల్పడ్డట్లు సమాచారం. బాధితుడు అప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినా నిందితులు పట్టుబడలేదు. ఇప్పుడయితే, దొంగతనం చేసిన యువకుల మధ్య వాటాలో గొడవ తలెత్తింది. దీంతో ఇద్దరిలో ఒకరు చోరీ విషయాన్ని స్వయంగా ఇంటి యజమానికి చెప్పాడు. ఈ వివరాలతో బాధితుడు మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఎస్సై రామారావు నిందితుడిని అదుపులోకి తీసుకొన్నారు.

## ఉప్పలచిలక అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

పెనుబల్లి, ఆగస్టు 06 (మహా): పెనుబల్లి మండల పరిధిలోని గౌరారం గ్రామ పంచాయతీ ఉప్పల చిలక అంగన్వాడి సెంటర్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని పెనుబల్లి సర్కిల్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. భాగంగా తల్లిపాల అవగాహన కల్పించటం, గ్రామపంచాయతీ పరిధిలోని గర్భిణీలకు బాలింతలకు తల్లిపాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. పెనుబల్లి సర్కిల్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ సుజాత, సుబ్బమ్మ, తిరుపతమ్మ, సుభద్ర, హెల్పర్ నాగమణి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# మూడేళ్ల అక్రమం.. చివరికి సీజ్

## అనుమతిలేని పాఠశాలపై విద్యాశాఖ కొరడా

- కొత్తగూడెంలో శ్రీ చైతన్య పాఠశాల క్లోజ్
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం
- తల్లిదండ్రుల్ని మోసగించిన కార్పొరేట్ స్కూల్
- అక్రమ పాఠశాలలపై అధికారుల మౌనం

**ఖమ్మం, మహా:** తెలంగాణలో విద్యా రంగం కార్పొరేట్ దోపిడీకి నిలయంగా మారినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యం, ప్రైవేట్ యాజమాన్యాల భగభరణం కారణంగా నిర్భందంగా నడుస్తున్న పాఠశాలలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని నందా తండాలో అనుమతులు లేకుండా మూడేళ్లుగా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను ఎట్టకేలకు బుధవారం విద్యాశాఖ సీజ్ చేయడం పెద్ద చర్చకు దారి తీసింది. ఈ ఘటన ఒక్క విద్యాసంస్థ నిర్వాహకుల ద్వంద్వ వైఖరిని మాత్రమే కాదు, విద్యాశాఖ అధికారుల నిస్సహకార్యతను కూడా బట్టబయలు చేసింది. చివరికి తల్లిదండ్రులు, విద్యార్థులు, సమాజమే దీని బాధితులవుతున్న దురవస్థ మనముందు నిలుస్తోంది.



### మూడేళ్ల నిషేధిత విద్యా కేంద్రం

నందా తండాలో 2022 నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా "శ్రీ చైతన్య" పేరుతో ఒక ప్రైవేట్ పాఠశాల నడుస్తోంది. అనుమతులు లేకపోయినా, నియమ నిబంధనలు ఉల్లంఘించినా, విద్యాశాఖ అధికారులు ఈ పాఠశాలపై తల దించుకోలేదు. విద్యా నిబంధనల ప్రకారం, ప్రతి పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి అవసరం. కానీ మూడేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల మౌనం ఇప్పుడు అనేక అనుమానాలకు దారి తీస్తోంది. అధికారుల నిష్క్రియత, పాఠశాల యాజమాన్యంతో అవిశ్వసనీయ సంబంధాలపై విద్యార్థి సంఘాలు తీవ్రంగా స్పందిస్తున్నాయి.

### అర్ధాంతర సీజ్ -తల్లిదండ్రుల వేదన

బుధవారం అకస్మాత్తుగా విద్యాశాఖ అధికారులు పాఠశాలను సీజ్ చేయడం విద్యార్థుల తల్లిదండ్రులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. తమ పిల్లలు చదువుకుంటున్న పాఠశాలను మూసివేస్తే వారి భవిష్యత్తు ఏంటి? అనేదే పెద్ద ప్రశ్నగా మారింది. వెంటనే విద్యార్థులను వాహనాల్లో ఇతర బ్రాంచులకు తరలించడమే కాక, తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వకపోవడం ఆందోళనకు గురి చేసింది. "ఇదేం పద్ధతి?" అంటూ తల్లిదండ్రులు సిబ్బందిని నిలదీశారు. పిల్లల భవిష్యత్తుతో ఇలా ఆడుకోవడం సబబా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కార్పొరేట్ విద్యా వ్యవస్థ మాయా చూపులు

తమ పిల్లల భవిష్యత్తును ఐఐటీ, జాతీయ ప్రమాణాల విద్య పేరుతో తల్లిదండ్రులకు వాగ్దానాలు ఇచ్చే కార్పొరేట్ పాఠశాలలు, అనుమతులు లేకపోయినా చట్టాలను లెక్కచేయకుండా నడుస్తున్న పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా తీవ్రతరం అవుతోంది. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం కూడా అదే తంత్రాన్ని ఉపయోగించి, తల్లిదండ్రుల్ని మోసం చేసి భారీ ఫీజులు వసూలు చేసింది. విద్యా ప్రమాణాలు ఎక్కడ? నిపుణ ఉపాధ్యాయులు ఎవరున్నారు? అన్న ప్రశ్నలు పక్కన పెట్టి తమ బ్రాండుతోనే తల్లిదండ్రుల విశ్వాసాన్ని కొల్లగొట్టారు.

### విద్యాశాఖ అధికారుల పాత్రపై తీవ్ర ఆరోపణలు

జిల్లా విద్యాశాఖ అధికారి రిటైర్మెంట్ కు మూడు నెలల ముందు అకస్మాత్తుగా పాఠశాల మూసివేయాలని ఆదేశాలు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. మూడేళ్లు ఎందుకు వేచి చూశారు? ఇప్పుడు ఎందుకు చర్యలు తీసుకున్నారు? ఆర్థిక లావాదేవీల ప్రభావమా? అంటూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ పాఠశాల పర్మిషన్ కోసం ఎప్పుడూ దరఖాస్తు చేయలేదా? లేక కావాలని అధికారులు కన్నెత్తి చూడలేదా? అన్నది స్పష్టత కోరుతోంది.

## మంగపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 06 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త జయశంకర్

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన అనుదీప్



**ఖమ్మం, మహా:** స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక నూతన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్యతో కలిసి పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించడం జరిగింది.గత ఐదు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జ్యూట్ బ్యాగులను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా వందలాది జ్యూట్ బ్యాగులను పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేయించి, బుధవారం కలెక్టర్ అనుదీప్ తో ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు.

## కుప్పెనకుంట్ల బీసీ గర్ల్స్ హాస్టల్‌ను పరిశీలించిన డా. మట్టా దయానంద్



**పెనుబల్లి, మహా:** సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలో ఉన్న బీసీ బాలికల హాస్టల్‌ను బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు. హాస్టల్ లో వసతి, భోజన సదుపాయాలను ఆయన స్వయంగా పరిశీలించి, విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వంటశాల పరిశుభ్రతపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి రోజూ భోజన సమయంలో వంట గదిలో పరిశుభ్రత పాటించాలన్నారు. నాణ్యమైన కూరగాయలు, నిత్యావసర సరుకుల వాడకం తప్పనిసరి అని వంటమేస్త్రి, హాస్టల్ ఇన్‌ఛార్జ్, కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు.

05
FOLLOW: @ANNTELUGU
7-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## జాతీయ స్థాయి “ఫోటో ఆఫ్ ది ఇయర్ 2025” అవార్డు గ్రహీత కొప్పుల గోపాల రావు



**పెనుబల్లి, ఆగస్టు 06 (మహా):** పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన కొప్పుల గోపాల రావు జాతీయస్థాయి ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పి ఎ ఐ) “వరల్డ్ ట్రైబల్ డే” సందర్భంగా జాతీయ స్థాయిలో ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న పెనుబల్లి మండలం కి చెందిన కొప్పుల గోపాల రావు ఫోటోగ్రాఫర్ కు తాను తిసిన ఫోటో ప్రతిష్టాత్మక ట్రైబల్ ఫోటో ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025కు ఎంపికైంది. ఈ అవార్డును ఈ నెల 18న విజయవాడలో జరిగే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలో అందుకోనున్నారు.

## డ్రమ్ సిడర్‌తో వరి విత్తనాలు వేసుకోవాలి: ఏవో బాలాజీ



**మహా ఆగస్టు 6 కొణిజర్ల:** డ్రమ్ సీడర్ తో వరి వేసుకోవటం వలన కూలీల కొరత అదికమించ వచ్చును, మరియు నాటు వెయ్యాలి అంటే ఒక ఎకరాకు వరి విత్తనాలు 30 అవసరం పడుతుంది, అదే డ్రమ్ సీడర్ తో 10 నుండి 12 కేజీల వరి విత్తనాలు సరి పోతాయి అని. నాటు వెయ్యటానికి ఒక ఎకరాకు 8 మంది కూలీలు అవసరం పడుతారు కాని డ్రమ్ సీడర్ తో ఒక ఎకరాకు ఒక కూలితో ఒక రోజుకి 2 నుండి 3 ఎకరాల వరకు డ్రమ్ సీడర్ తో వరి వేసుకోవచ్చు అని ఏవో బాలాజీ వివరించారు. మండల పరిధిలో పల్లిపాడు గ్రామం లో తాటిపల్లి పిచ్చయ్య డ్రమ్ సీడర్ తో 5 ఎకరాలు వేస్తుండగా ఏవో బాలాజీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏవో బాలాజీ మాట్లాడుతూ నాటు వెయ్యటం వలన ఎకరాకు 3000 రూపాయలు ఖర్చు వస్తుంది అదే డ్రమ్ సీడర్ తో ఒక కూలి 800 రూపాయలతో అయిపోతుంది, కొత్తగా నార్లు పోసుకొనే సమయం లేదు కాబట్టి ఎవ్వరు నార్లు పోసుకోవద్దు సూచించారు. నాగార్జునసాగర్ కాలువ కింద నాట్లు వేసే రైతులు దీర్ఘ కాలిక రకాలు వేసుకోవద్దు అని తక్కులవ కాల పరిమితి గల రకాలు వేసుకోవాలి అని.నాటు పద్ధతి కంటే డ్రమ్ సీడర్ కాని వెద జల్లు పద్దతి కాని వేసుకోవాలి అని అన్నారు.

## ఉచితంగా మట్టి, నీరు నమూనా్నా పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 6 మహా:** రైతు మిత్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మట్టి, నీటి నమూనాలను ఉచితగా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి యం.రాధ పేర్కోన్నారు. మండల కేంద్రంలో రైతు మిత్ర ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా మట్టి, నీటి నమూన పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... రైతులు పొలంలో నేల, నీరులో ఉండే ఉదజని..సూచిక లవణ శాతముల కొలమానం కొరకు పీహెచ్ మరియు ఈసీ మీటర్ల ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రైతు మిత్ర నిర్వహాకులను ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు విక్రయించే ప్రతీ వస్తువు కు రశీదులు అందించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహాణ ను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అదే విధంగా రైతులు నానో యూరియా గురించి అవగాహాన కల్పించాలని సూచించారు. రైతులకు ఖర్చులు తగ్గి.. అదిక దిగుబడి ఆదాయం వస్తుందని అన్నారు. రైతుల ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అవినాష్, పి.రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ ఉద్యమానికి తీరని లోటు

## రోడ్డు ప్రమాదంలో బొల్లోజు అయోధ్య మరణం

### శాశ్వత నిద్రలోకి ఉద్యమ నాయకుడు

- కమ్యూనిస్టు ఉద్యమానికి వేదనాత్మక రోజు
- పినపాక రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత

**కొత్తగూడెం , మహా:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కార్యకర్తల మధ్య నిలువెత్తు నాయకుడిగా గుర్తింపు పొందిన బొల్లోజు అయోధ్య, బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. సూర్యాపేట వద్ద హైదరాబాదుకు బయలుదేరిన క్షణాల్లో, ముందున్న లారీ సడన్ బ్రేక్ వేయడం వల్ల జరిగిన ఘోర ప్రమాదంలో అయోధ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో ప్రయాణిస్తున్న డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ వార్త వెలువడిన వెంటనే సీపీఐ వర్గాలు, కార్యకర్తలు, ఆయన్ను సన్నిహితంగా చూసిన ప్రతి ఒక్కరి గుండెల్లో దిగ్భ్రాంతి నిండి పోయింది. అయోధ్య మణుగూరు నుంచి సూర్యాపేటకు వచ్చి కూతురింట్లో బసచేసి, తెల్లవారుజామున హైదరాబాదుకు బయలుదేరారు. అయితే సూర్యాపేట పరిధిలోని హైవేపై ముందుగా వెళ్తున్న లారీ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, వారి కారు బలంగా ఢీకొట్టింది. ఈ మృత్యుదృశ్యం అనంతరం అయోధ్య శరీరాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం ఖమ్మం సీపీఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌కు, అక్కడి నుంచి కొత్తగూడెం పార్టీ కార్యాలయానికి, చివరకు మణుగూరుకు తరలించనున్నారు. అక్కడే ఆయన అంత్యక్రియలు జరగనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.

### జీవితం అంతరించినా... ఉద్యమం నిలిచిపోదు...

బొల్లోజు అయోధ్య జీవితం సమానతా ఉద్యమానికి అంకితమైందని సీపీఐ నాయకులు పేర్కొంటున్నారు. పినపాక నియోజకవర్గం ప్రజల ముద్దుబిడ్డగా ఎదిగిన అయోధ్య, మణుగూరు జడ్పీటీసీగా, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా ప్రజాసేవ చేశాడు. రైతు కూలీలు, కార్మికుల పక్షంగా ఎన్నో ఉద్యమాల్లో ముందుండి నడిచాడు. మణుగూరు, పినపాక ప్రాంతాల్లో పార్టీని శక్తివంతంగా తీర్చిదిద్దడంలో అయోధ్య పాత్ర అపూర్వమైనది. ఆయన మరణం పై సీపీఐ శ్రేణులే కాదు, ప్రజా వర్గాల్లో కూడా తీవ్రమైన విషాదం వ్యాపించింది. రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే



కూనంనేని సాంబశివరావు తక్షణం కార్యక్రమాలు రద్దు చేసుకొని అయోధ్య అంత్యక్రియల్లో పాల్గొనడానికి బయలుదేరిన సంగతి తెలిసిందే. పువ్వాడ నాగేశ్వరరావు, భాగం హేమంతరావు, దండి సురేష్, సాబీర్ పాషా తదితరులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

### రాజకీయ పరిమితుల్ని దాటి వెళ్లిన నేత...

ఒక నేతగా మాత్రమే కాకుండా, ఒక మానవతావాది, ఒక న్యాయయోధుడిగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న బొల్లోజు అయోధ్యపై పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, “బొల్లోజు అయోధ్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు. ఆయన సేవలు పినపాక ప్రాంతానికి వరంగా నిలిచాయి” అని పేర్కొన్నారు. మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కూడా సంతాపం తెలియజేస్తూ, “అయోధ్య ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకుడు. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి వామపక్ష రాజకీయాలకు వెలుగు చూపిన నేత” అని కొనియాడారు.

### చివరి యాత్ర ప్రజల మధ్యే...

మణుగూరు ప్రజలు అయోధ్య అంతిమ యాత్రను గుండెల్లోని రోదనలతో వీడనున్నారు. పార్టీ గౌరవంగా, ప్రజల ప్రేమగా ఆయన పార్థివ దేహాన్ని మణుగూరులోని ప్రజల మధ్య ఉంచి, పార్టీ జెండాతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పార్టీ కార్యకర్తలు, రైతులు, కార్మికులు, సాధారణ ప్రజలు ఈ యాత్రలో పాల్గొననున్నారు.



# బీసీ ముసుగులో కాంగ్రెస్ మతపరమైన ఆటలు!

## జంతర్ మంతర్‌కు బీసీలు కరువై, పేమెంట్ ప్రదర్శకులు!

- 42% రిజర్వేషన్ అంత నాటకం
- ముస్లింల రిజర్వేషన్‌కి బీసీ ముసుగు
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల పేరిట మత రాజకీయాలకు దారితీసే కుట్రను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోందని, బీసీల హక్కులను ముసుగుగా ఉపయోగిస్తూ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనే అజెండాతో ముందుకు సాగుతుండటం బాధాకరమని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఖమ్మం బీజేపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ ధర్నా ప్రయోజనాల వెనుక దాగిన అసలైన లక్ష్యాన్ని బహిర్గతం చేశారు. “డిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీల హక్కుల కోసం కాదు. అది పూర్తిగా ముస్లింలకు రిజర్వేషన్ కల్పించే ప్రయత్నమే. బీసీ రిజర్వేషన్ బిల్లప్‌తో మతపరమైన వర్గాలకు లాభం చేకూర్చాలన్నదే వారి దుశ్చింతన,” అని మండిపడ్డారు. నిజమైన బీసీ హక్కుల కోసం పోరాటం చేయాల్సిన సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను వేదికగా పెట్టుకొని ముస్లింలకు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. “బీసీలకు ఐదు శాతం, ముస్లింలకు పక్కాగా ఇరవై శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న కాంగ్రెస్ విధానం రాజ్యాంగానికి విరుద్ధం. మతపరమైన రిజర్వేషన్ అనేది రాజ్యాంగం స్పష్టంగా నిషేధించింది,” అని స్పష్టం చేశారు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాకు బీసీల మద్దతు కరువై, పేమెంట్ ఆర్టిస్టులను తీసుకెళ్లి బంధువుల మధ్య తలెత్తే దయనీయ దృశ్యాలను కనిపించేలా చేశారు. “ఇది బీసీలకు సంఘటన కాకుండా బీజేపీపై కుట్రగా అభివర్ణించాల్సిన స్థితి. కాంగ్రెస్ నేతలు సమాజాన్ని మోసం చేస్తున్నారు,” అని విమర్శించారు. బీసీల హక్కులపై పెద్ద గొంతుగా మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క బీసీ నేతను కూడా ముఖ్యమంత్రిగా చేసిందా? అని ప్రశ్నించారు. “బీసీ లు వాడుకునే వస్తువులుగా మారిపోయారు. పదవులు బీసీలకు ఇవ్వడం కన్నా తమ నేతల కులరాజకీయాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయి,” అని మండిపడ్డారు. “బీసీ డిక్లరేషన్ కేవలం మాటల మాయ. బడ్జెట్‌లో దానికి ప్రతిఫలించేదేమీ లేదు. రూ. 20 వేల కోట్ల సబ్ ప్లాన్ హామీ గాలికి వదిలేశారు. ఇది బీసీలను మోసం చేసే అత్యంత ఘోరమైన రాజకీయ వ్యూహం,” అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ బిసి ఘర్జన సభలో నాయకులు



**దమ్మపేట ,ఆగస్టు 6 మహా :** బిసి లకు రాజ్యాధికారం లో గౌరవ స్థానం కల్పించాలని ,చట్ట సభలలో 44శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం ఆద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చేపట్టిన చలో డిల్లీ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బుధవారం డిల్లీలో ని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బిసి ఘర్జన ధర్నాలో అశ్వారావుపేట శాసన సబ్యులు జారే ఆదినారాయణ ఆద్వర్యంలో దమ్మపేట మండల కాంగ్రెస్ బిసి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. బిసి ల కోసం పార్లమెంట్ లో బిల్ పై ఆమోదం తెలిపేంతవరకు పోరాడతామని బిసి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యరగొర్ల రాధాకృష్ణ ,జోనెబోయిన శ్రీనివాసరావు ,తుమ్మా రాంబాబు ,ముళ్ళపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు



**ఖమ్మం,మహా:** ఆగస్టు 3, 4 తేదీలలో హన్మ కొండలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ విభాగంలో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బుధవారం అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొందిన ఖమ్మం జిల్లా క్రీడాకారులను కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆగస్టు 3, 4 తేదీలలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ విభాగం అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన స్యాట్ జి అకాడమీ అథ్లెటిక్స్ క్రీడాకారులు, ఖమ్మం జిల్లా క్రీడాకా రులు పాల్గొని 23 బంగారు, 11 రజత,11 కాంస్య పతకాలు మొత్తం 45 పతకాలు సాధించారని కలెక్టర్ తెలిపారు

## అయోధ్య మృతికి సంతాపం తెలిపిన ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం, మహా:** సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సంతాపం తెలిపారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఆయన.. విషయం తెలుసుకుని ఈ మేరకు ఓ ప్రకటన లో పేర్కొన్నారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విద్యుత్ శాఖలో ఆర్టిజన్ల కన్వర్షన్ చేయాలి



**ఖమ్మం సిటీ, మహా:** తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా జిల్లా కమిటీ జనరల్ బాడీసమావేశం బి.పుష్ప రాణి అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.ప్రసాద్ పాల్గొని విద్యుత్ సంస్థల్లో అనేక సమస్యలు ఉన్నాయని తక్షణం వాటిని పరిష్కరించాలని యాజమాన్యాన్ని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ




**నేలకొండపల్లి, ఆగస్టు 6 మహా:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు చెందిన సామాజిక తనిఖీ నివేదికల పై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజావేదిక ను నిర్వహించారు. మండలం లోని 32 గ్రామపంచాయతీలలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనుల పై గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నిర్వహించిన పనుల పై సామాజిక తనిఖీ నిర్వహించారు. మొత్తం 32 గ్రామపంచాయతీలకు గాను, 11 గ్రామపంచాయతీలు పూర్తిగా నివేదికలు పూర్తి చేశారు. వీటిలో పలు గ్రామాలలో మష్టర్ల నమోదు లో దిద్దుబాటు ఉన్నట్లు గుర్తించారు. మరి కొన్ని పంచాయతీలలో ఉపాధి నిధులతో నాటిన మొక్కలు ఎండిపోయినట్లు తేలింది. పంట కాలువలు చెత్తచెదారం తో నిండి ఉన్నట్లు నివేదికలో వివరించారు. ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు రికవరీ చేయాలని ఆదేశించారు. పలు పంచాయతీలకు చెందిన కొంత మంది అవకతవకలు జరిగినట్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 06(మహా):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ పథకం సింగరేణి యాజమాన్యం అమలు చేయబోతుం దని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలుచేయుట వలన కార్మికులకు చేకూరే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో యాజమాన్యం ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డిజిఎం(పర్సనల్)లు కే.అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్, డివై.పిఎం నరేన్ చక్రవర్తి, ఈఎస్ఐసి తెలంగాణ ఆర్ఓ జే.శ్రీహరి, ప్రిన్సిపల్ ఎంప్లాయర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామం శివారులో 8 మంది పేకాటరాయులను పట్టుకున్నట్లుగా బోడు ఎస్సై పొడి శెట్టి శ్రీకాంత్ తెలిపిన కథనం ప్రకారం మామిడి తోటలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో సిబ్బంది ఇతనికి చేయగా లచ్చగూడెం గ్రామానికి చెందిన చీమల ప్రసాద్, దొడ్డ రాజేష్, కాలం భాను ప్రకాష్, దొడ్డ వసంతరావు, కిష్టారం గ్రామానికి చెందిన వేప హనుమంతు, అక్కడినుండి పాయం సత్యం, దొడ్డ ముక్తేష్, జబ్బ కళ్యాణ్, అనే ముగ్గురు పారిపోయారని దొరికిన వారి దగ్గర నుంచి 32వేల నగదు క్యాష్ 5 సెల్ ఫోన్లు నాలుగు ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడం జరిగిందని ఎనిమిది మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

FOLLOW: @ANNTELUGU
7-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పేదలకల సాకారం అయ్యింది

**దమ్మపేట ,ఆగస్టు 6 మహా :** రేషన్ కార్డుల మంజూరు తో పేదల కల సాకారం అయ్యిందని నాచారం ప్రజలు సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. బుధవారం మండలంలోని సీతారామపురం



పంచాయతీ లో కార్యదర్శి శ్రీరామ్మూర్తి ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ లు లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గత దశాబ్దకాలంగా ప్రభుత్వ సంక్షేమ పధకాలు పొందడానికి అవసరమైన రేషన్ కార్డులు లేక పేదలు ,మద్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని నాచారం కాంగ్రెస్ గ్రామ అద్యక్షులు జల్లపల్లి కిషోర్ తెలిపారు. నేటి ప్రజా ప్రభుత్వంలో 10 సంవత్సరాల కలను ఈరోజు నెరవేర్చినందుకు లబ్ధిదారులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతారాంపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జల్లిపల్లి కిషోర్ ,గ్రామ ఉపాధ్యక్షులు జల్లిపల్లి పుల్లయ్య , గ్రామ కిసాన్ అధ్యక్షులు యామర్తి సత్యనారాయణ ,జల్లిపల్లి నాగేశ్వరావు , కోలా వెంకటేశ్వరరావు ,జల్లిపల్లి సురేష్ ,నెల్లూరు శ్రీనివాసరావు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**టేకులపల్లి - మహా :** వాగోడ్డు తండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో జయశంకర్ జయంతిని బుధవారం జరుపుకున్నారు, తెలంగాణ రాష్ట్ర



ఏర్పాటుకు అంకితమైన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన చేసిన సేవలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను వివరించడం, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. జయశంకర్ జీవితం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గురించి విద్యార్థులకు తెలియ చేశారు. జయశంకర్ ఆశయాలను విద్యార్థులకు తెలియజేయడం, తెలంగాణ ఉద్యమం గురించి అవగాహన కల్పించడం, దేశభక్తి, సామాజిక స్పృహను పెంపొందించడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయలు బాణోత్ లక్ష్మ, విద్యార్థులు పాల్గొన్నారు

# వైరా ఎస్సై రామారావును సన్మానించిన జర్నలిస్టులు

**తల్లాడ, ఆగస్టు, 6, (మహా ):** సేవా కార్యక్రమాల్లో రామారావు కృషి అభినందనీయం: ఏనుగు వెంకటేశ్వరావు వైరా ఎస్సై పి రామారావు తన విధులు నిర్వహిస్తూ సమాజ సేవా కార్యక్రమలలో ఆయన చేస్తున్న సెవలు ఎంతో అభినందనీయమని ప్రజాపక్షం బ్యూరో టి యు డబ్ల్యూ ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు అన్నారు. తల్లాడ ఆర్బి గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో వైరా ఎస్సై పి రామారావు ను తల్లాడ మరియు ప్రజాపక్షం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు తల్లాడు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బహుదూర్ సీతారాముల మరియు టికే ప్రసన్నన్ తో కలిసి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఏనుగు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎస్సై పి రామారావు కృత్రిమ కాలులు ఏర్పాటు విషయంలో ఎంతో చొరీలు చూపుతు ఎంతోమంది వికలాంగులకు అండగా నిలబడి వారు నడిచే విధంగా కాలు ఏర్పాటు చేయడంలో తన వంతు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు



# నైపుణ్యం ఉన్న యువతకు ఉపాధి భరోసా

**ఖమ్మం, మహా:** యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు, ల్యాబ్లు, టాటా టెక్నాలజీస్ సహకారం తో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని,



మెషనరీపై పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు, ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఇసుక లారీల బీభత్సం... రాస్తారోకో

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమలాపురంలో ఇసుక లారీల నుంచి అల్లకల్లోలం తలెత్తుతోంది. కమలాపురం, రాయి గూడెం వద్ద ఉన్న ఇసుక రాంపుల నుండి రాత్రి పగలూ తేడా లేకుండా భారీ వాహనాల రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ వందల సంఖ్యలో లారీలు వెళుతుండటంతో



గ్రామ రహదారులు ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడెప్పుడు ప్రమాదం జరగబోతుందోనన్న భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న పరిస్థితి ఏర్పడింది. పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. మూడంకెల లారీలు వేగంగా పరుగెత్తుతూ, పక్కనే నడిచే వాహనదారులను, పాదచారులను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. పశువులు దారిలో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోతున్న ఉదంతాలు కూడా నమోదవుతున్నాయి. రోడ్డుపై మృత్యు ఊపిరిలా ఈ లారీలు తిరుగుతున్నాయి. ఇసుక రవాణాతో పాటు గాలిలో కలిసిన దుమ్ము కాలుష్యం, ఊపిరాడని పరిస్థితులు గ్రామాల్లో నెలకొన్నాయి. ఇళ్లపై పొడి దుమ్ము కమ్ముకొని జీవనం దిక్కుతెచ్చుకునే స్థితిలో లేదు. ట్రాక్టర్ల ద్వారా కొంత నీటిని చల్లినా, విపరీతమైన ఎండల కారణంగా అది కూడా ఆవిరైపోతోంది. దాంతో దుమ్ము మరింత అలుముకుంటోంది. ఈ ఇబ్బందులు అధికమవుతాయని, గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తామని అధికార యంత్రాంగం గతంలో హామీ ఇచ్చినా, అలా ఏమీ జరగలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇసుక లారీలపై తార్పాల్ కప్పే పనుల్లో భాగస్వామ్యం కల్పిస్తామని చెప్పినా, ఆ ఉపాధి అవకాశాలు ఆమడ దూరంగా మిగిలిపోయాయని వాపోతున్నారు. ఈ నిరాశ, నిస్పృహ, న్యాయం కోసం చేసిన పోరాటానికి రూపంగా బుధవారం గ్రామస్తులు రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించారు. “ఇక్కడ బతకడం భయంగా మారింది. లారీలు మన ప్రాణాల మధ్యే పరుగెత్తుతున్నాయి. పిల్లలను పాఠశాలకు పంపాలన్నా గుండె ధైర్యం కావాలి. పశువులు పడవేస్తున్నాయి. పైగా ఊపిరాడని స్థితి. మేమేమైనా మనుషులం కదా. ఇలా ఎందుకు జరుగుతోంది?” అంటూ ఒక గ్రామస్తుడు కన్నీటి స్వరంతో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించి, రాయిగూడెం , కమలాపురం ఇసుక రాంపుల వద్ద నిరంతరాయంగా సాగుతున్న రవాణాను తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు స్పందించాలని గట్టిగా డిమాండ్ చేశారు. ప్రజా భద్రతను పక్కనబెట్టి, ఇసుక వ్యాపారానికి దాసోహమైపోతే, ప్రజల సహనం కోల్పోయే ప్రమాదముందని ఈ రాస్తారోకో హెచ్చరికగా తీసుకోవాలని వక్తలు స్పష్టం చేశారు.

FOLLOW: @ANNTELUGU
7-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రెవెన్యూ లీలలు

## బ్రతికుండగానే.. చంపేశారు..

- దరఖాస్తు చేసుకున్నది బర్త్ సర్టిఫికెట్ కోసం.. ఇచ్చింది డెత్ సర్టిఫికెట్
- ఇదేంటని అడిగితే .. అసభ్యంగా ప్రవర్తించిన ఉద్యోగి
- క్రమశికణా చర్యలు తీసుకోవాలంటున్న బాధిత మహిళా

**కూసుమంచి, మహా:** బ్రతికి ఉన్న ఓ చిన్నారిని చంపేశారు.. బయటకాదండీ బాబు.. ఆన్ లైన్ లో.. రెవెన్యూ లీలలు ఆ విధంగా ఉన్నాయి..తన కుమార్తేకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని సదరు మహిళా దరఖాస్తు చేసుకుంటే.. డెత్ సర్టిఫికెట్ ను ఇచ్చి చేతులు దులుపుకున్నారు రెవెన్యూ ఉద్యోగులు.. ఇదేంటని ఆ ఉద్యోగిని అడిగితే ఇది ఇచ్చేదు ఎక్కువ అంటూ అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధిత మహిళా మీడియా ముందు వాపోయింది. ఈ సంఘటన కూసుమంచి మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన కదారి మాద విద్య అనే రెండున్నర ఏళ్ళ బాలిక బర్త్ సర్టిఫికెట్ కోసం పుట్టిన ఆరు నెలల తరువాత దరఖాస్తు చేసుకోగా పంచాయతీ లో రికార్డులు లేనందున తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోమని పంచాయతీ కార్యదర్శి చెప్పారు. కాగా సదరు బాలిక తల్లిదండ్రులు సంవత్సరం క్రితం బాలిక బర్త్ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అప్పటి నుండి అవి సరిగా లేవు ఇవి సరిగా లేవంటూ రెవెన్యూ ఉద్యోగి కాలయాపాన చేశారు.

ఆగస్టు 4 వ తేది బర్త్ సర్టిఫికెట్ కోసం కార్యలయానికి వెళ్లగా బర్త్ సర్టిఫికెట్ తహసీల్దార్ కార్యాలయం ముద్ర వేసి మరి చేతికి అందించారు. తన బిడ్డకు బర్త్ సర్టిఫికెట్ వచ్చిందని సంతోష పడిన బాలిక తల్లి మమత కొద్ది సేపు తరువాత ఆ సర్టిఫికెట్ ను చూడగా షాక్ కు గురైంది. తన బిడ్డకు బర్త్ సర్టిఫికెట్ బదులు డెత్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు చిన్నారి తల్లి గమనించింది. షాక్ గురైనా తల్లి మమతా చాలా సేపు బాధపడింది. తక్షణమే రెవెన్యూ ఆఫీస్ కు వెళ్ళి డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన ఉద్యోగిపై మండిపడింది. అధికారిని ఇది ఏమిటని అడుగగా వెంటనే ఆమే దగ్గర నుండి లాక్కొని




చింపివేసినట్లు బాధిత మహిళా తెలిపింది. డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన రెవెన్యూ అధికారులు, దానిని తీసుకుని బర్త్ సర్టిఫికెట్ అందించారు. కానీ అందులో ఎక్కడ డెలివరీ అయినా వివరాలు నమోదు చేయలేదు. అది పంచాయతీ సెక్రటరికి చూపించగా ఆయన వెనక్కి పంపించాడు. దీంతో ఆగ్రహంతో ఉన్న మమత తిరిగి రెవెన్యూ ఆఫీస్ కు వచ్చి హాస్పిటల్ వివరాలను నమోదు చేయాలని అడిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఆ ఉద్యోగి మమత పై దురుసుగా ప్రవర్తించాడని మమతా వాపోయింది. నేను నీకు ఇది ఇవ్వడమే ఎక్కువ, అసలు నేను నీకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వను. తహసీల్దార్ ను వెళ్లి అడుక్కో పొ అంటూ ఆమెను తీవ్రంగా మందలించాడు. దీనితో వారు తహసీల్దార్ ను కలవడానికి వెళ్లగా తహసీల్దార్ రవి కుమార్ కోర్టు పని ఉండి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో బాలిక తల్లిదండ్రులు మీడియా మిత్రులను ఆశ్రయించగా, అసలు విషయం బయటకు పొక్కింది.

### చర్యలు తీసుకోవాలని డిమాండ్

రెవెన్యూ శాఖలో ఉద్యోగులు తప్పులు మీద తప్పులు చేస్తున్నారు. పనుల నిమిత్తం కార్యలయానికి వచ్చిన ప్రజలను ఇష్టం వచ్చినట్లు దుషించే అధికారుల పై సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### విచారణ చేస్తాం: తహసీల్దార్ రవికుమార్

తాను బుధవారం కోర్టు పని ఉండి కార్యాలయానికి రాలేదని, జరిగిన విషయం నాదృష్టికి సదరు బాలిక తల్లిదండ్రులు ఫోన్ లో విషయం తెలిపారని, మీరు మరల రేపు కార్యాలయానికి వస్తే సరి చేసి ఇస్తామని తెలిపినట్లు ఆయన చెప్పారు. కాగా బుధవారం కార్యాలయం లో జరిగిన వివాదం తనకు పూర్తిగా తెలువదని అయన వివరణ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో ఇంజనీర్ మృతి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 06 (మహా):** రోడ్డు ప్రమాదంలో విద్యుత్ శాఖకు ఉద్యోగి మరణించిన సంఘటన జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఖమ్మం టౌన్ డివిజన్ లో గల ఖమ్మం టౌన్ 3 సెక్షన్ సబ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ చెన్నారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో కుటుంబంతో సహా ఒక శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పడమటి నరసాపురం గ్రామ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కార్ నీ లారీ ఢీకొనడంతో జరిగిన యాక్సిడెంట్లో అకాల మరణం చెందారని ఆ శాఖకు చెందిన ఉద్యోగులు తెలియజేశారు. ఖమ్మం విద్యుత్ శాఖలో జరిగిన దిగ్భ్రాంకర విషాద దుర్ఘటనలో మృతిచెందిన సబ్ ఇంజనీర్ చెన్నారావు కుటుంబానికి ఆ శాఖోద్యోగులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కరెంట్ మోటార్లు, టైర్లు దొంగల అరెస్ట్

**కూసుమంచి, మహా:** కూసుమంచి పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ చోరీ ఘటనను పోలీసులు భద్రంగా ఛేదించారు. బుధవారం ఉదయం కూసుమంచి నుండి నాను తండా వెళ్తున్న రోడ్డులో శివాలయం దగ్గర వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు, అనుమానాస్పదంగా మూడుమంది వ్యక్తులు మూడు మోటార్ సైకిళ్ళపై ప్లాస్టిక్ బస్తాలతో వెళ్తుండగా వారిని ఆపేందుకు యత్నించారు. అయితే వారు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించడంతో స్థానిక పోలీసులు అప్రమత్తమై వారిని పట్టుకున్నారు. విచారణలో వారు ఇటీవల కాలంలో ఈశ్వరమాదారంలో దొంగతనానికి పాల్పడి ఐదు కరెంట్ మోటార్లు, పాలేరు పరిధిలోని హట్యా తండలో చిన్న కాలువ వద్ద ఏడుమంది రైతుల మోటార్లు చోరీ చేసినట్టు ఒప్పుకున్నారు. దొంగల వద్ద నుంచి 14 కిలోల కాపర్ వైర్, 7 కరెంట్ మోటార్లు, మూడు వాహన టైర్లు, దొంగతనానికి ఉపయోగించిన మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కూసుమంచికి చెందిన పుట్ట నరేష్ అలియాస్ శ్రీను (27), యాట రాజు (24), నిమ్మల రమేష్ (40), నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి దొంగతనాలు పెరుగుతున్న తరుణంలో, ఈ అరెస్టులు రైతుల్లో భద్రతా నమ్మకాన్ని కలిగించాయని పోలీసులు పేర్కొన్నారు.

# రామవరం మాజీ సింగరేణి ఉద్యోగి తులసిరామ్ హఠాన్మరణం

**కొత్తగూడెం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం టూ ఇంక్లైన్ ప్రాంతానికి చెందిన మాజీ సింగరేణి ఉద్యోగి కోలపురి తులసి రామ్ (62) మంగళవారం హఠాన్మరణం చెందారు. ఆయన ఉదయం అకస్మాత్తుగా ఛాతినొప్పితో బాధపడటంతో కుటుంబసభ్యులు దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించాలని సలహా ఇచ్చారు. ఖమ్మం తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో గుండెపోటు రావడంతో తులసిరామ్ ప్రాణాలు కోల్పోయారు. తులసిరామ్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందులో పెద్ద కుమార్తె బుధవారం తండ్రికి తలకొరివి పెట్టి కన్నీరుమున్నీరుగా విలపించింది. కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మిత్రులు, బంధువులు తులసిరామ్ మృతికి సంతాపం తెలిపారు

# తక్షణమే యూరియా సరఫరా చేయండి

**ఖమ్మం, మహా:** రైతుల భవిష్యత్తు పంటలపై ఆధారపడిన వ్యవసాయ రాష్ట్రానికి ఎరువులు, ఉత్పత్తి దశలలో అవసరమయ్యే ముడి పదార్థాల సరఫరా ఎంత కీలకమో బహుళ దళాల సహకారంతో కూడిన పాలనలో మరింతగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి తక్షణ అవసరమైన యూరియా సరఫరా చేయాలని, ఆయిల్ పామ్ సాగు పెంపునకు ప్రతికూలంగా మారుతున్న దిగుమతి సుంకాన్ని మళ్లీ పెంచాలని విజ్ఞప్తి చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందుబాటులో ఉందని, ఇది రైతుల అవసరాలకు సరిపోదని తుమ్మల వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ అది ఇంకా పూర్తిగా రాష్ట్రానికి రాలేదని తెలిపారు. మే నెల నుండి జూలై వరకు రాష్ట్రానికి రావలసిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఏర్పడిందని వివరించారు. ఈ మొత్తం కొరతను కూడా ఆగస్టు నెల కేటాయింపుల్లో కలిపి వెంటనే సరఫరా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సరఫరాలో మరోసారి



ఆలస్యం జరిగితే రైతుల పంటలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదముందని హెచ్చరించారు.